రైతులకు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి - నరసాపురం

ప్రకృతి సిద్ధమైన సేంద్రియ వ్యవసాయానికి ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని ఉండి కృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ మల్లికార్జునరావు, వ్యవసాయ శాస్త్రవేత్త వినయలక్ష్మి అన్నారు. మండలంలోని కొత్త నవరసపురంలో ఉండి కృషి విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో ఎస్సి ఉప ప్రణాళికలో భాగంగా 25 మంది రైతులకు గురువారం ప్రొత్సాహలను అందజేశారు. రైతుల భూములను సారవంతం చేసుకునేందుకు 40 మంది ఎస్సి రైతులకు ఒక్కొరికి పది కేజీల చొప్పున నవధాన్యాల కిట్లు పంపిణీ చేశారు. సేంద్రియ బియ్యం, పప్పు ధాన్యాలు పురుగు పట్టకుండా ఉండేందుకు హెర్మాటిక్ బ్యాగ్‌ను ఒక రైతుకు ఇచ్చారు. కెవికె ఉద్యాన శాస్త్రవేత్త హిమబిందు, ఎడిఎ ఇ.అనిల్ కుమారి, సర్పంచి పాల్గొన్నారు.

నవ ధాన్యాల కిట్లతో రైతులు

తాగునీటి నాణ్యత ఎంత..!

విచ్చలవిడిగా తాగునీటి ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు

తాగునీరు నాణ్యత ప్రమాణాలపై నీలినీడలు

అధికారుల పర్యవేక్షణ కరువు

సంబంధం లేదంటున్న పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

రెండు జిల్లాల్లో వందల సంఖ్యలో తాగునీటి ప్లాంట్లు

20 లీటర్లు నీరు రూ. పది నుంచి రూ. 25 వరకూ వసూలు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ప్రజల జీవనానికి ప్రధాన ఆధారమైన తాగునీటిపై రెండు జిల్లాల్లో ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడింది. ముఖ్యంగా ప్రయివేటు ఆధ్వర్యంలో నడిచే తాగునీటి ఆర్ఓ ప్లాంట్లపై అధికారుల పర్యవేక్షణ లేకుండా పోయింది. గ్రామాల్లో విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న తాగునీటి ఆర్ఓ ప్లాంట్లు సరఫరా చేసే తాగునీరు నాణ్యతా ప్రమాణాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. నాణ్యతను పూర్తిగా గాలికొదిలేసిన పరిస్థితి నెలకొంది. దీంతో నాణ్యతలేని నీటిని తాగుతున్న జనం అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న పరిస్థితి కొనసాగుతోంది. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో దాదాపు ప్రతి గ్రామంలోనూ ఒకటి, అంతకు మించి ఆర్ఓ ప్లాంట్లు ఉన్న పరిస్థితి ఉంది. దీంతో రెండు జిల్లాల్లో వందల సంఖ్యలో తాగునీటి ఆర్ఓ ప్లాంట్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఆర్ఓ ప్లాంట్లు ఎన్ని కొనసాగుతున్నాయన్నా వివరాలు పంచాయతీ శాఖ వద్ద లేవంటే ఆశ్చర్యపోక తప్పదు. తాగునీటి ఆర్ఓ ప్లాంట్లలో 20 లీటర్ల నీటికి రూ.పది నుంచి రూ.25 వరకూ వసూలు చేస్తున్న పరిస్థితి ఉంది. కూలింగ్ వాటర్ టిన్నులకైతే రూ.30 వరకూ తీసుకుంటున్నారు. ఆర్ఓ ప్లాంట్లలో తాగునీటికి సంబంధించి ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. నిబంధనలను సక్రమంగా పాటించడం లేదంటూ జనం గగ్గోలు పెడుతున్న పరిస్థితి నెలకొంది. బోర్ల నుంచి నేరుగా తాగునీటిని తోడేసి టిన్నుల్లో నింపేసి ఇచ్చేస్తున్నారంటూ జనం చెబుతున్న పరిస్థితి. జనం నిలదీసినా సమాధానం చెప్పని పరిస్థితి కొనసాగుతోంది. తాగునీటి ఆర్ఓ ప్లాంట్ల సమస్యపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో తాగునీటి ఆర్ఓ ప్లాంట్లు పెట్టాలంటే పంచాయతీ అనుమతి ఉండాలి. పట్టణాల్లో అయితే మున్సిపాల్టీ అనుమతి ఉండాల్సి ఉంది. ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు అనుమతిస్తున్న పంచాయతీ, మున్సిపాల్టీలు తాగునీటి నాణ్యత గురించి పట్టించుకోవడం లేదు. తాగునీటి నాణ్యత ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు సంబంధించందంటూ సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులు మాత్రం తాగునీటి ఆర్ఓ ప్లాంట్లు తమ పరిధిలోకి రావంటూ చెబుతున్న పరిస్థితి. ఆర్ఓ ప్లాంట్లలో తాగునీటి నాణ్యతను ఎవరు పరిశీలిస్తారో తెలియని పరిస్థితి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వాటర్ ఆర్ఓ ప్లాంట్లలో తాగునీటి నాణ్యత సరిగ్గాలేని పరిస్థితి నెలకొంది. వందల సంఖ్యలో కొనసాగుతున్న తాగునీటి ప్లాంట్లను ప్రభుత్వం పటించుకోకపోవడం ఏమిటో ఏ ఒక్కరికీ అర్థంకావడం లేదు. తాగునీటి ఆర్ఓ ప్లాంట్లలో తనిఖీలు మచ్చుకకు కూడా లేకుండా పోయాయి.

తాగునీటి ఆర్ఓ ప్లాంట్ల నీరే అత్యధికంగా వినియోగం

పంచాయతీలు సరఫరా చేసే తాగునీరు సరిగ్గా లేకపోవడంతో రెండు జిల్లాల ప్రజానీకం నూటికి 80 శాతం మంది ఆర్ఓ ప్లాంట్లలో నీటినే తాగుతున్నారు. రోజుకు రూ. 20 నుంచి రూ.40 తాగునీటికే ఖర్చుపెడుతున్నారు. నెలకు దాదాపు రూ.వెయ్యి వరకూ తాగునీటికి ఖర్చవుతున్న పరిస్థితి ఉంది. డెల్టా ప్రాంతాల్లో తాగునీటి వనరులు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఆక్వా చెరువుల నీటిని పంట కాలువల్లోకి వదలడంతో తాగునీరు పూర్తిగా కలుషితంగా మారింది. రెండు జిల్లాల్లో దాదాపు రెండు లక్షలకు పైగా ఎకరాల్లో ఆక్వా చెరువులు సాగువుతున్నాయి. 80 శాతంపైగా ఆక్వా చెరువులు నిబంధనలకు విరుద్ధంగానే తవ్వకాలు సాగాయి. చేపలు, రొయ్యలు సాగుచేసే చెరువుల్లో యాంటిబయోటిక్స్ వంటి మందులను సైతం పెద్దఎత్తున వినియోగిస్తున్న పరిస్థితి ఉంది. కోళ్ల వ్యర్థాలను సైతం ఆక్వా చెరువుల్లో కలుపుతున్నారు. ఆ నీటినే పంట కాలువల్లోకి వదులుతున్నారు. పంచాయతీలు ఆ నీటినే రక్షిత నీటి ట్యాంకుల్లో నింపుతున్నాయి. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల పర్యవేక్షణ చేస్తారు. ఫిల్టర్ బెడ్‌లో సరిగా లేకపోవడంతో తాగునీటి నాణ్యత లేకుండా పోతోంది. కొన్నిచోట్ల పసర్ల కంపుతో ఉన్న నీటినే పలు పంచాయతీల్లో సరఫరా చేస్తున్న పరిస్థితి కొనసాగుతోంది. దీంతో జనం ఆర్ఓ ప్లాంట్లపైనే ఆధారపడుతున్నారు. అక్కడ కూడా తాగునీటి నాణ్యతపై నీలినీడలు కమ్ముకోవడంతో జనానికి ఏంచేయాలో అర్థంకాని పరిస్థితి నెలకొంది.

నాణ్యతపై మాకు సంబంధంలేదు..

జి.త్రినాథ్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ, ఏలూరుజిల్లా

గ్రామాల్లో ఏర్పాటు చేసే తాగునీటి ఆర్ఓ ప్లాంట్లకు పంచాయతీ ఆధ్వర్యంలోనే అనుమతిలిస్తారు. తాగునీటి నాణ్యతకు సంబంధించి ఆర్‌డబ్ల్యూఎస్‌కు సంబంధం లేదు. పంచాయతీ శాఖ అధికారులే చూసుకోవాలి.


గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న కలెక్టర్ నాగరాణి

కలెక్టర్‌కు గవర్నర్ చేతుల మీదుగా అవార్డు

మానవతా సేవలందించేందుకు ముందుండాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

విపత్కర పరిస్థి తుల్లో నిస్వార్థమైన మానవతా సేవలు అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. గురువారం ప్రపంచ రెడ్ క్రాస్, ప్రపంచ తలసేమియా దినోత్సవ వేడుకల్లో భాగంగా విజయవాడ రాజ్ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర గవర్నర్, ఐఆర్‌సిఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు ఎస్.అబ్దుల్‌నజీర్ చేతుల మీదుగా అవార్డు, గోల్డ్ మెడల్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అందుకున్నారు. జిల్లాలో ఏర్పడిన వరదల సమయంలో అత్యుత్తమ సేవలను అందించినందుకు గుర్తింపుగా 2024-25 సంవత్సరానికి కలెక్టర్ నాగరాణిని రెడ్‌క్రాస్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ అధ్యక్షులు నాగరాణి మాట్లాడుతూ గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందని, ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. రెడ్‌క్రాస్ సేవలంటే తనకెంతో ఇష్టమని, క్లిష్ట పరిస్థితుల్లో వారి సేవలు వెలకట్టలేనివని తెలిపారు. ఈ అవార్డుకు ప్రాతినిధ్యం వహిస్తున్న విలువలను నిలబెట్టుకుంటూ, నేను సేవ చేసే అదష్టం ఉన్న వ్యక్తుల జీవితాలపై సానుకూల శాశ్వత ప్రభావాన్ని చూపడానికి కృషి చేస్తూ అవిశ్రాంతంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి మున్సిపల్ వర్కర్స్ యూనియన్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆప్కాస్ విధానాన్ని రద్దు చేసి ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. గత సంవత్సరం మున్సిపల్ కార్మికులు నిర్వహించిన 17 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలకు జిఒలు ఇచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొంటారని, కార్మికుల సమస్యలపై కొనసాగింపు సమ్మె ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తాడికొండ జయరాం కృష్ణ, కొడమంచిలి బాబు, తాడికొండ శ్రీను, ధనరాజ్, ధనాల శివయ్య, కళ్లేపల్లి మంగ నాయకత్వం వహించారు.

హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యాన ధర్నా

ప్రజాశక్తి - తణుకు

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పీవీ. ప్రతాప్ డిమాండ్ చేశారు. స్థానిక స్టేట్ వేరింగ్ హౌసింగ్ కార్పొరేషన్స్ గోడౌన్స్ (ఎస్‌డబ్ల్యూయుసి) వద్ద హమాలీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నిరసన ధర్నా చేపట్టారు. హమాలీ కార్మికులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులకు రూ.10 లక్షలు ప్రమాద బీమా అమలు చేయాలని, ఎస్‌డబ్ల్యూయుసి పని చేస్తున్న కార్మికులకు ఇఎస్ఐ అమలు చేయాలని, కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ హమాలీ కార్మికుల కోసం 1976లో చేసిన చట్టం వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదన్నారు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటినా నేటికీ హమాలీ కార్మికులకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిందేమీ లేదన్నారు. లేబర్ కోడ్స్ ప్రకారం రోజూ వేతనం రూ.178 నిర్ణయించడం బాధాకరమన్నారు. ఒక పక్క అన్ని రకాల ధరలూ పెరుగుతుంటే, తగ్గించడం చేతగాక రోజు వారీ వేతనం రూ.178 చెప్పడం శోచనీయమన్నారు. సిఐటియు మాత్రం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రూ.26 వేలు ఇవ్వాలని కోరుతోందని తెలిపారు. అనంతరం గోడౌన్ మేనేజర్‌కు సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శీలబోయిన శ్రీనివాసరావు, చిటికెన నాగబాబు, ఎస్.గోవింద్, సత్తిబాబు, నూకరాజు, రమణబాబు, భాషా, డి.శ్రీను, ఆసూరి రాజు, పద్దయ్య, శంకరం, ఏసు, రమణ, సూర్యనారాయణ, ఏడుకొండలు, గార రంగారావు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న కార్మికులు

ఆదర్శ రైతు మంత్రి రామానాయుడు

దాళ్వాసాగులో ఎకరానికి 65 బస్తాల అధిక దిగుబడి

సొంత పొలంలో సాధించిన ఫలితాలు

పొలంలో మందు కొడుతున్న మంత్రి నిమ్మల

సాగుచేస్తున్న మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - పాలకొల్లు

రైతుబిడ్డగా వ్యవసాయం గురించి, రైతుల కష్టాల గురించి తెలిసిన మంత్రి రామానాయుడు ఆదర్శ రైతుగా నిలిచారు. మంత్రి సొంత పొలంలో దాళ్వా వరిసాగులో ఎకరానికి 65 బస్తాలు అధిక దిగుబడులు సాధించారు. అతి తక్కువ పెట్టుబడులతో యాజమాన్య పద్ధతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలతో అధిక దిగుబడులు సాధించినట్లు పాలకొల్లు వ్యవసాయ సహాయ సంచాలకురాలు అడ్డాల పార్వతి, మండల వ్యవసాయ అధికారి కె.రాజశేఖర్‌లు తెలిపారు. పాలకొల్లు ఎడి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇరువురు వివరాలను వెల్లడించారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలో మంత్రి రామానాయుడు తన 6 ఎకరాల విస్తీర్ణంలో వరి పిఆర్ 126 సన్న రకం(గ్రేడ్ ఎ) దాల్వా సాగు చేశారు. ఎకరానికి 65 బస్తాలు చొప్పున ఆరెకరాల్లో 390 బస్తాలు దిగుబడి సాధించారు. అతితక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు పొందారు. ఆయన ఎంఎల్ఎగా నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సమస్యలను తీర్చడంలోనూ, మరోపక్క కీలకమైన జలవనరుల శాఖ మంత్రిగా ఎంత బిజీగా, ఒత్తిడితో ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ఉండే 2 రోజుల్లో కొద్దిపాటి సమయం దొరికినప్పుడల్లా పొలంకి వెళ్లి స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. నాట్లు వేయడం దగ్గర నుంచి కలుపు తీయడం, ఎరువులు వేయడం, పురుగుమందులు చల్లడం ఇలా ప్రతి పనిలోనూ వ్యవసాయ కూలీలతో కలిసి మమేకమయ్యేవారు. పంటకు కావలసిన యాజమాన్య పద్ధతులు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా సస్యసంరక్షణ చర్యలు తీసుకోవడం వంటివి చేశారు. ఎక్కడ పొల్లు గింజలు లేకుండా ముందు నుంచి జాగ్రత్తలు తీసుకున్నారు. సకాలంలో నారు పోసి నాట్లు వేయడం, ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులు, పురుగులు, తెగుళ్ల నివారణ చర్యలు, నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు మురుగునీరు బయటికి తీసి పిలక దశలో చేనును ఆరబెట్టడం ద్వారా పైరు, వేర్లకు గాలి వెలుతురు బాగా తగలడం, అధికంగా పిలకలు మొలవడం వంటివి అధిక దిగుబడులకు సాధ్యమైంది. మరీ ముఖ్యంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు సలహాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ అధిక దిగుబడులతో మంచి ఫలితాలు సాధించారు. ప్రతి రైతు ఈవిధంగా వ్యవసాయంలో ప్రత్యేకమైన శ్రద్ధను కనబరిస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని ఎడిఇ పార్వతి, ఎడి రాజశేఖర్‌లు తెలిపారు. ఆదర్శ రైతుగా నిలిచిన మంత్రి రామానాయుడును వ్యవసాయ శాఖ తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు చెప్పారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి యూనియన్ బ్యాంకు కృషి

రీజనల్ హెడ్ సంగీత కుమారి


రైతులకు రుణ అర్హత పత్రాలను అందిస్తున్న రీజనల్ హెడ్ సంగీత కుమారి

ప్రజాశక్తి - భీమవరం

రైతుల ఆర్థిక అభివృద్ధికి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరంతరం కృషి చేస్తోందని బ్యాంక్ రీజనల్ హెడ్ సంగీతకుమారి అన్నారు. భీమవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ కార్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ రుణ అవగాహనా, రుణ వితరణ సదస్సు కోపల్లె గ్రామంలో గురువారం నిర్వహించారు. రైతులకు వివిధ రకాల వ్యవసాయ రుణాలు, అర్హతలు, ప్రభుత్వ మద్దతు పథకాలపై అవగాహన కల్పించారు. రైతులు తమ రుణ అవసరాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బ్యాంకు అధికారులు వారి సందేహాలను నివృత్తి చేసి, రుణాల మంజూరుకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ హెడ్ సంగీతకుమారి మాట్లాడుతూ రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు అవగాహనా సదస్సు దోహదపడుతుందన్నారు. జిల్లాలోని రైతులందరూ వ్యవసాయ అవసరాలకు బ్యాంకు రుణాలను వినియోగించుకోవలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ బ్యాంకు అన్ని శాఖల్లో రైతులకు అందుబాటులో రుణాలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా రూ.70 కోట్ల రుణాలను పదిహేను రోజుల్లో అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. అనంతరం రైతులకు రుణ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేషనల్ హెడ్ వెంకన్న బాబు, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి నాగేంద్రప్రసాద్, చీఫ్ మేనేజర్ శ్రీధర్, లావణ్య, రమేష్ నాయుడు, వ్యవసాయ సాంకేతిక అధికారి మల్లేశ్వరరావు, పశుసంవర్ధక శాఖ ఎడి ప్రియదర్శిని పాల్గొన్నారు.

ఆపరేషన్ సింధూర్‌కు ఎపి క్యాబినెట్ పూర్తి మద్దతు

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

45 రోజుల్లో తాగునీటి సమస్య ఉండదు

ఆక్వా చెరువుల నీరు కాలువలోకి వదిలితే చర్యలు తప్పవు

డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణరాజు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులను హతమార్చడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కి ఎపి క్యాబినెట్ పూర్తి మద్దతు ప్రకటించిందని ఎపి డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని, ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సింధూర్‌కి దేశ ప్రజలంతా పూర్తి మద్దతు ఇచ్చారన్నారు. త్వరలోనే కాశ్మీర్లోని పిఒకేని మన ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని, ప్రశాంతమైన కాశ్మీర్‌ను మనం పొందుతామని ఆయన అన్నారు. ఉండి నియోజకవర్గంలో నీటి ఎద్దడిని అరికట్టేందుకు చర్యలు చేపట్టామని, ఇప్పటికే పూర్తిగా మంచినీటి చెరువును నింపడం జరిగిందని, అదేవిధంగా మైక్రో ఫిల్టర్లు ఏర్పాటు చేసి రక్షిత నీటిని అందిస్తామన్నారు. రానున్న 45 రోజుల్లో మంచినీటి సమస్య లేకుండా పరిష్కరిస్తామన్నారు. కాలువల ప్రక్షాళన దిశగా ఇప్పటికే ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘం నాయకులు ఏడు చోట్ల కాలవలు డ్రెయినేజీ ప్రక్షాళన పనులు ప్రారంభించారు. 20 రోజుల్లో పనులు పూర్తిచేస్తామని తెలిపారు. ఎక్కడైతే ఆక్వా రైతులు కాలువలు, డ్రెయినేజీ గట్లను ఆక్రమించిన వారు వాటిని సరిచేసుకోవాలని తెలిపారు. కాల్వగట్ల పనులకు ప్రొక్లైన్లు వెళ్లేందుకు వీలుగా ఉండాలని, లేనిపక్షంలో చెరువుల వద్ద ఏర్పాటు చేసిన జనరేటర్లు, షెడ్లు తొలగిస్తామన్నారు. ముఖ్యంగా డ్రెయినేజీ వ్యవస్థ లేకుండా చెరువులు చేస్తున్నవారు చెరువునీటిని కాలవల్లోకి వదలటం ద్వారా ప్రజలు రోగాలబారిన పడుతున్నారని, వారంతా డ్రెయినేజీకి పైప్లైన్ వేసుకోవాలని, లేనిపక్షంలో చెరువు అనుమతిని రద్దు చేస్తామని తెలిపారు. వెంకయ్య, వయ్యేరు కాలువను ప్రస్తానం చేస్తామని తెలిపారు. అక్కడ ఆక్రమణకు గురికావడం వల్ల బుడమేరు ముంపుకు గురవుతుందని అన్నారు. అలాగే కొల్లేరు ప్రక్షాళన ఉంటుందని తెలిపారు. ఉప్పుటేరు, కుడి, ఎడమల ఆక్రమణ పూర్తిగా తొలగిస్తామన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనికోసం 100 కిలోమీటర్ల వైర్ కొనుగోలు చేయడం జరిగిందని, మీ సీసీ కెమెరాల వల్ల వాహనాలతో పాటు చోరీలకు పాల్పడేవారిని ఒకసారి ఫొటో తీస్తే ఈ ప్రాంతంలో ఎక్కడ తిరిగిన ఎఐ టెక్నాలజీ సాయంతో కనుగొనవచ్చని అన్నారు. కోర్టు అనుమతి ఉన్న ఆక్రమణలే తొలగిస్తున్నామని, అదే సమయంలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు కూడా మంజూరు చేసి వారి ఇళ్లను తొలగిస్తున్నామన్నారు. ఇప్పటికే ఆక్రమంలో ఉన్న 90 శాతం లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.



మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

ఆక్వా రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

మాట్లాడుతున్న జెసి

ప్రజాశక్తి - ఉండి

ఆక్వారైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉండి మత్స్య పరిశోధన కేంద్రంలో ఆక్వాసాగులో సాంకేతిక అనుకరణలు, యాజమాన్యం పద్ధతులు అంశంపై రైతులకు జరుగుతున్న మూడు రోజుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి జెసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతతో అధిక ఉత్పత్తులు సాధించవచ్చునని అన్నారు. ఆక్వా సాగులో మంచి క్వాలిటీతో ఉత్పత్తిని పెంపొందించడానికి, రైతులు కొత్త టెక్నాలజీ పద్ధతులను తెలుసుకోవడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆక్వా అంటేనే ముందుగా గుర్తుకు వచ్చేది పశ్చిమ గోదావరి జిల్లా అన్నారు. ఇక్కడ జరిగే సాగు విధానాలను తెలుసుకోవటానికి అనేక ప్రాంతాల నుంచి రైతులు రావడం జరుగుతుందని అన్నారు. ఆక్వా రైతులు నూతన సాంకేతిక యంత్రాలను ఉపయోగించి ఉత్పత్తులను పెంచుకోవాలని సూచించారు. ఆక్వా సాగులో మెలుకులను పాటించి సాగుచేయాలని తెలిపారు. జిల్లాలో 1.33 లక్షల ఎకరాలకు గాను రిజిస్ట్రేషన్ చేసుకున్నవి 49 వేల ఎకరాలు మాత్రమేనని తెలిపారు. ఆక్వాసాగులో టెక్నాలజీ పెంపొందించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు మరింత కొత్త పద్ధతులను తెలుసుకునేందుకు నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డ్ హైదరాబాద్ వారితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాల ద్వారా రైతులు అవగాహన చేసుకుని క్వాలిటీతో ఉత్పత్తులను పెంచాలని జెసి అన్నారు. అనంతరం ఆక్వా రైతులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి నాగలింగాచారి, డైరెక్టర్ ఫిషరీస్ అభిషేక్(బీహార్) ఫిషరీస్ యూనివర్సిటీ ఒఎస్‌డి డాక్టర్ సుగుణ, ఎంపేడ ఫీల్డ్ ఆఫీసర్ దుర్గారావు, డాక్టర్ చంద్రశేఖర్, మత్స్య పరిశోధన కేంద్రం ఇన్‌ఛార్జి చంద్రశేఖరరావు, కెవికె మత్స్యశాఖ శాస్త్రవేత్త శ్రీనివాసరావు, విశ్రాంత ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఫణిప్రకాష్, ఎఫ్‌డిఒలు, విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా వంతెన..!

మరమ్మతులు చేయాలని ప్రజలు వేడుకోలు

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రమాదకరంగా ఉన్న వంతెన

మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న వంతెనలు మరమ్మతులకు గురయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వాటిపై ప్రయాణించే వాహనచోదకులు ఎప్పుడు ప్రమాదాలు జరుగుతాయోనని భయపడుతున్నారు. జగన్నాధపురం పంచాయతీ మత్స్యగడలో జిఅండ్‌వి కాలువపై గతంలో నిర్మించిన వంతెన రెయిలింగ్ మరమ్మతులకు గురైంది. ఇదే వంతెన శ్లాబులో కొంతభాగం గతంలో కూలిపోవడంతో ఆర్అండ్‌బి శాఖాధికారులు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించారు. ఇటీవల రెయిలింగ్ మొత్తం ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. ఈ వంతెనపై ప్రతిరోజూ విద్యార్థులను ఇళ్ల నుంచి విద్యాలయాలకు, అక్కడ నుంచి ఇళ్లకు చేరవేసే వాహనాలు, విద్యార్థులు, రైతులు, ప్రజలు ప్రయాణిస్తుంటారు. జగన్నాధపురం వంతెన రెయిలింగ్ సమస్యను ప్రజాశక్తి ఆర్అండ్‌బి శాఖ డిఇ కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా మరమ్మతులకు చర్యలు చేపడతానన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ పాతూరు పరిధిలో ఉన్న విద్యుత్ లైన్‌ల మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.నరసింహమూర్తి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. మహాలక్ష్మినగర్, పిఅండ్‌టి కాలనీ ఫీడర్లకు సంబంధించిన డిఎస్ చెరువు ఏరియా, ఝాన్సీరాణి హాస్పిటల్ ఏరియా, పంపు హౌస్, మహాలక్ష్మి నగర్, సత్యవతి నగర్, చెట్ల రోడ్, టిటిడి కల్యాణమండపం రోడ్లలోని పట్టణ వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వాధీనం చేసుకున్న బియ్యం, వాహనం

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - పెనుగొండ

మండలంలోని సిద్ధాంతం జంక్షన్ వద్ద వాహనం ఆపి, విజిలెన్స్, రెవెన్యూ, పౌర సరఫరా అధికారులు తనిఖీ చేయగా 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు గుర్తించామని రీజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వి.శ్రీరాంబాబు అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం ప్రకారం వారి ఆదేశాల మేరకు గుర్తించి వాహనం యజమాని, డ్రైవర్ కోర్నేపల్లి మణికంఠను ప్రశ్నించగా ఆ బియ్యం తణుకు పరిసర ప్రాంతాలలో పేదల వద్ద కొనుగోలు చేసి తూర్పుగోదావరి జిల్లాకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలో రూ.లక్ష 40 వేల విలువ కలిగిన బియ్యం రూ.5,85,837ల విలువ కలిగిన వాహనం వెరసి మొత్తం రూ.7,25,837లు విలువ కలిగిన సొత్తును సీజ్ చేసి కోర్నేపల్లి మణికంఠ, తూర్పుగోదావరికి చెందిన ఎన్‌వి.రామకృష్ణ, ఉండమట్ల మణికంఠలపై నిత్యావసరవస్తువుల చట్టం 1955 ప్రకారం వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో విజిలెన్స్ సిఐ శివరామకృష్ణ, పెనుగొండ సివిల్‌సర్ సత్యనారాయణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ధనుంజయరెడ్డి ఇంట్లో సోదాలు దారుణం

తహశీల్దార్ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధుల నిరసన

ప్రజాశక్తి - ఆకివీడు

తెలుగు దినపత్రిక సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి నివాసంలో అక్రమంగా పోలీసులు సోదాలు నిర్వహించడం దారుణమని విలేకరి కోటేశ్వరరావు అన్నారు. అక్రమ సోదాలను నిరసిస్తూ గురువారం స్థానిక పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కొద్దిసేపు నిరసన నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ సందాని వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ దాడులు ప్రజాస్వామ్యం, పత్రికా రంగాన్ని అవమానపరచడమేనని, పత్రికాస్వేచ్ఛను హరించడమేనని పేర్కొన్నారు. ఈ రకమైన విధానం ఎంత మాత్రం సరికాదని, ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు అంబటి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు విలేకరి వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శ్రీనివాస్, చింత ఆదిశేషు, ఎస్.సర్కార్, పాత్రికేయులు పాల్గొన్నారు.

నరసాపురంలో..

కొనసాగిన వేసవి విజ్ఞాన తరగతులు

ప్రజాశక్తి - నరసాపురం

ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా గురువారం కథలు గురించి వివరించారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జీవిత చరిత్ర, తాతయ్య కథలు, నీతి కథలు, జంతు ప్రపంచం, పరమానంద శిష్యులు మొదలైనవి చదివించడం నాకిష్టం కార్యక్రమం జరిగింది. రిసోర్స్ పర్సన్ శాస్త్రవేత్త సుబ్బారావు పాల్గొని ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ డే సందర్భంగా రెడ్ క్రాస్ గురించి పిల్లలకు వివరించారు. 1864 మే 8న రెడ్ క్రాస్ సంస్థ స్థాపించబడింది. దేశ విదేశాల్లో రెడ్ క్రాస్ సేవలు వినియోగించబడుతున్నాయి. ముఖ్యంగా మానవతవాదాన్ని, మానవుల జీవితాలను, ఆరోగ్యాలను కాపాడటానికి ప్రథమ చికిత్స, వైద్యశాలలు స్థాపించడం, రక్తం సేకరించడం మొదలైన సేవలు నిర్వహిస్తారని తెలియజేశారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జన్మదినం సందర్భంగా వారి జీవిత చరిత్ర గురించి వివరించారు. సిహెచ్ శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించారు. ఇంగ్లీష్ భాష ఉచ్ఛరణ, సిలబుల్స్, వకాబులరీ గురించి విపులంగా వివరించారు. చిత్రలేఖనంలో బేసిక్స్ గురించి, వేమన పద్య శతకాలు వివరించారు. రిసోర్స్ పర్సన్ రావి కృపారావు పాల్గొని పిల్లలకు గుడ్ హ్యాండ్ రైటింగ్‌లో శిక్షణ ఇచ్చారు. డాక్టర్ చినమిల్లి శ్రీనివాస్ కమ్యూనికేషన్ స్కిల్స్ గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమాన్ని గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కెజెఎస్ఎల్.కుమారి పర్యవేక్షించారు.

పెనుమంట్ర : ఇంటా బయటా పెద్దలను గౌరవించడం గురించి ఇంటి నుంచే పిల్లలు తెలుసుకోవాలని విశ్రాంత ఉపాధ్యాయిని పి.సువర్ణ గౌరి అన్నారు. గురువారం మార్టేరు శాఖా గ్రంథాలయంలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లలకు యోగ తదితర అంశాలు బోధించారు. ఎల్‌వి సూర్యనారాయణ మూర్తి జనరల్ నాలెడ్జ్ మీద పిల్లలకు అవగాహన కల్పించి వివిధ ప్రశ్నలు అడిగి, సమాధానాలు రాబట్టారు. ఈ వేసవి శిక్షణా శిబిరంలో యస్. జశ్వంత్, ఎస్.రామచరణ్, టి.రఘునందన్, టి.కార్తికేయ రెడ్డి, ఎస్.ప్రణవ్, కె.తనూష, డి.జయంత్ నీలారెడ్డి, పి.నాగశ్రీ రామిరెడ్డి, టి.హాసిని, కె.దీక్షిత, లక్ష్మి ప్రసన్న, బి.ఆశ సరయు, గ్రంథాలయాధికారి పిటిఎస్.కూమార్, కె.రామిరెడ్డి పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

ప్రజాశక్తి
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

తక్కువ ఫీజులతో కార్పొరేట్ విద్య

వాణీ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ వాణికృష్ణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

కృషి పట్టుదల, ఏకాగ్రతతో చదివిస్తే సామాన్య విద్యార్థులను సైతం అత్యుత్తమ మార్కులతో అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ టాపర్స్‌గా నిలిపేందుకు మా విద్యాసంస్థ వాణీ పబ్లిక్ స్కూల్ కృషిచేస్తుందని స్కూల్ డైరెక్టర్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని అవార్డు గ్రహీత వాణికృష్ణ తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికా శిక్షణతో కార్పొరేట్‌కు దీటుగా సామాన్య ఫీజులతో అందరికీ అందుబాటులో ఉండే 1991లో స్థాపించిన వాణి పబ్లిక్ స్కూల్ 34 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో ఏనాడు ఇంటింటికి తిరిగి, విద్యార్థులను చేర్పించమని అడగకుండా గురువు వద్దకే విద్యార్థులు అనే విధంగా విలువలతో కూడిన విద్య అందిస్తున్న ఏకైక విద్యాసంస్థగా పేరొందిందని డైరెక్టర్ వాణీ తెలిపారు. ఇటీవల జీనియస్ రామానుజన్ అకాడమీ ఆఫ్ మ్యాథ్స్ అండ్ సైన్స్ ఫర్ ఐఐటి వారు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రతిభా పరీక్ష పోటీలలో రాష్ట్రస్థాయిలో 1, 3, 7, 9, 11 మొదలైన 11 ర్యాంకులను వాణీ విద్యార్థులు సాధించారన్నారు. ఇటీవల ఉమెన్ అండర్ 17, అండర్ 19లో మహిళ, బాలికల క్రికెట్ విభాగంలో వాణి స్కూల్ 9వ తరగతి విద్యార్థిని రిషిక కృష్ణన్ బిసిసిఐ అండర్ 19 క్రికెట్ విభాగంలో ఎంపికై, ప్రస్తుతం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్నట్లు తెలిపారు. వాణి పబ్లిక్ స్కూల్ 34 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో అనేకమంది విద్యార్థులు సైంటిస్టులుగా, డాక్టర్లుగా, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, డెంటిస్టులుగా అన్ని రంగాలలోనూ ఉన్నారని తెలియజేయుటకు వాణి యాజమాన్యంగా గర్విస్తున్నామని తెలియజేశారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో మొత్తం 33 మంది హాజరుకాగా, 550 మార్కులకు పైబడి 8 మంది, 500 మార్కులకు పైపడి 12 మంది, 450 మార్కులకు పైబడి పదిమంది విద్యార్థులు సాధించడంతో నూటికి నూరు శాతం ఫస్ట్ క్లాస్‌లతో విజయం సాధించిన వాణీ విద్యార్థులను తాడేపల్లిగూడెం మండల విద్యాశాఖ అధికారి వి.హనుమ, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు అభినందించారన్నారు.

వాణీ పబ్లిక్ స్కూల్

డైరెక్టర్ వాణీ కృష్ణ దంపతులు

స్కూలు ప్రత్యేకతలు..

1. సాధారణ ఫీజులతో, అత్యున్నత ప్రమాణాలతో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్యా బోధన
2. అనుభవజ్ఞులైన బోధన సిబ్బందితో తరగతుల నిర్వహణ
3. చదువుతోపాటు విద్యార్థులను చెస్, క్రికెట్, ఫుట్బాల్, స్కేటింగ్ తదితర అనేక క్రీడలలో తీర్చిదిద్ది రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను తయారుచేయడం
4. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ వహించడం
5. విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్లలో ప్రత్యేక శిక్షణ
6. ఫ్రూట్స్ డే, వెజిటేబుల్స్ డే, సైన్స్ ఫేర్ తదితర ఈవెంట్స్ నిర్వహణ
7. క్షేత్రస్థాయి పరిశీలన, ఫీల్డ్ ట్రిప్స్‌తో విద్యార్థులకు అవగాహన
8. అంకితభావం మాది.. అగ్రస్థానం వాణి విద్యార్థులది



ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులతో..

20న జాతీయ సమ్మెను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి - పెంటపాడు

ఈనెల 20న జాతీయ సమ్మెలో ఉపాధి కూలీలు పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు చిర్లపుల్లారెడ్డి, కండెల్లి సోమరాజు ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు. బడ్జెట్లో రెండు లక్షల 40 వేల కోట్లు కేటాయించాలని, ఉపాధి కూలి రూ.600 ఇవ్వాలని, 200 రోజులు పనిదినాలు కల్పించాలని, సమ్మర్ అలవెన్స్‌ను వెంటనే పునరుద్ధరించాలని, పనిచేస్తూ చనిపోయిన ఉపాధి కూలీకి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్లతో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధి మేట్లు, సంఘ నాయకులు ఆకుల రామారావు తదితరులు మాట్లాడారు.

తాడేపల్లిగూడెం : మాట్లాడుతున్న వ్యకాస నాయకులు సోమరాజు

తాడేపల్లిగూడెం : ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ సమ్మెలో ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు ఉపాధి కూలీలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన తాడేపల్లిగూడెం రూరల్ కృష్ణయ్య పాలెం గ్రామంలో ఆయన పర్యటించి జాతీయ సమ్మె ప్రాధాన్యత, అందులో ఉపాధి కూలీలు ఎందుకు పాల్గొనాలి అనే అంశాల మీద ఆయన మాట్లాడారు. ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయడం కోసం, ఉపాధి సమస్యల పరిష్కారం కోసం ఉపాధి కూలీలు కూడా ఈ సమ్మెలో భాగస్వామ్యం అవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, గజ్జరుపు రంగారావు, మడిచర్ల సోమరాజు ఉన్నారు.

సహకారం అందజేస్తున్న ఎస్ఐలు

బాస్కెట్ బాల్ వేసవి శిక్షణకు సహకారం

ప్రజాశక్తి - పెనుమంట్ర

బాస్కెట్‌బాల్‌లో ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడానికి వేసవి శిక్షణా శిబిరం నిర్వహించడం హర్షణీయమని ఆచంట నియోజకవర్గం పరిధిలోని పెనుమంట్ర, పెనుగొండ, ఆచంట పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలు కె.స్వామి, కె.గంగాధర్, కె.వెంకటరమణ అన్నారు. మండలంలోని మార్టేరు ఎస్‌విజి క్రీడా ప్రాంగణంలో గత కొద్ది రోజులుగా విశ్రాంత పిడి కర్రి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని వారు సందర్శించి, ప్రోత్సహిస్తూ నగదు విరాళాలు అందించారు. సీనియర్ ప్లేయర్ సత్యనారాయణ రెడ్డి (విశాఖ) క్యాంపుకు తనవంతు సహకారంగా 10 బాల్స్‌ను స్పాన్సర్ చేశారు. హాజరైన పిల్లలందరికి కిట్‌లను అందించుటకు అవకాశం కలిగిందని కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితునికి రూ.30 వేలు సాయం

ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం మానవత్వమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్, ఎంఎల్‌ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. గురువారం ప్రమాదవశాత్తు గాయపడిన భీమవరం 18వ వార్డుకు చెందిన జనసైనికుడు మందూరి జయప్రకాష్‌కు రాజ్ ట్రస్ట్ గంటా రాజ్ కుమార్ సౌజన్యంతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.30 వేలను ఎంఎల్‌ఎ అంజిబాబు చేతుల మీదుగా ఎంఎల్‌ఎ క్యాంప్ కార్యాలయంలో అందించారు. తోటివారిని ఆదుకునేందుకు జనసైనికులు ముందుకు రావడం అభినందనీయమని ఎంఎల్‌ఎ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్‌ట్రస్ట్ చైర్మన్ గంటా రాజ్ కుమార్, వబిలిశెట్టి రామకృష్ణ, కొప్పినిడి శ్రీనివాస్, బ్యాంక్ బాబీ, రెడ్డి సత్తిబాబు, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, యర్రంశెట్టి రాజేష్, రెహ్మాన్, మల్లువలుస రఘుబాబు, తుంపల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సహకారం అందజేస్తున్న ఎంఎల్‌ఎ, తదితరులు

ఇష్టపడి చదివితే అద్భుత విజయాలు తథ్యం

మానవత మండల అధ్యక్షులు కుక్కల లీలాప్రసాద్

ప్రజాశక్తి - ఆచంట

కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నేడు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్నారని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల అధ్యక్షులు కుక్కల లీలప్రసాద్ అన్నారు. గురువారం ఆచంట మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతిలో మండలంలో ఇంగ్లీష్, తెలుగు మీడియంలో ప్రథమ స్థానాల్లో విజయం సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్భుతమైన ప్రగతిని సాధించి, అత్యధిక మార్కులు సాధించడానికి ఇష్టపడి చదవడం మాత్రమే ఏకైక మార్గమని కొనియాడారు. మండల స్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో 583 మార్కులతో ప్రథమ స్థానం పొందిన వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పాఠంశెట్టి సౌమ్య శ్రీలేఖ, మండల స్థాయిలో తెలుగు మాధ్యమంలో 577 మార్కులతో ప్రథమ స్థానం పొందిన కరుగోరుమిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి యడ్లపల్లి జైసాయి గణేష్‌లను నగదు పారితోషికంతో పాటు, ప్రశంసాపత్రాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవత ఆడిట్ కమిటీ సభ్యులు నెక్కంటి శివన్నారాయణ, ఆత్మీయ సహకార కమిటీ కొమ్మనపెద్ది శర్మ, అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గుండాబత్తుల ఆనంద్ కుమార్, గౌరవ కుటుంబసభ్యులు కొలుకులూరి సత్యనారాయణ, మండల శాఖ కోశాధికారి తమ్మినీడి సత్యనారాయణమూర్తి, సహాయ కార్యదర్శి మానేపల్లి వెంకటేశ్వరరావు విద్యార్థుల తండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులను సత్కరిస్తున్న మానవత సభ్యులు

అధికారులు ప్రోటోకాల్ పాటించకపోవడం దారుణం

ఇన్‌ఛార్జి ఎంపిపి గొల్లపల్లి శ్రీనివాస్

మాట్లాడుతున్న ఎంపిపి

ప్రజాశక్తి - యలమంచిలి

మండలపరిధిలోని ప్రభుత్వాధికారులు కనీస ప్రోటోకాల్ పాటించకపోవడం దారుణమని యలమంచిలి ఇన్‌ఛార్జి ఎంపిపి గొల్లపల్లి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ఏ గ్రామానికి వెళ్లినా.. కనీసం ఆ గ్రామ సర్పంచి, ఎంపిటిసి, పంచాయతీ కార్యదర్శులకు కనీసం సమాచారం ఇవ్వకుండా విధులను నిర్వహిస్తున్నట్లు అనేక గ్రామాల నుంచి సర్పంచిలు, ఎంపిటిసిలు తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకపోవడం చట్ట విరుద్ధమని, ఇప్పటికైనా అధికారులు తీరులో మార్పులేకుంటే ప్రోటోకాల్ పాటించని అధికారులపై జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ శాఖల పురోగతి, అభివృద్ధి పనులపై సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రేమాన్విత, తహశీల్దార్ గ్రంధి పవన్ కుమార్, వైస్ ఎంపిపి కొప్పాడ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారిని సిహెచ్.దేవి, ఎలక్ట్రికల్ ఎఇ కిరణ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు తాళ్ల నాగరాజు, పాలంకి శ్రీనివాస్, కొండేటి జీవరత్నం, వినుకొండ ధనలక్ష్మి, రావూరి వెంకటరమణ, జిల్లెళ్ల రత్నరాజు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

తహశీల్దార్ ఐవివి సత్యనారాయణ

ప్రజాశక్తి - నరసాపురం

కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నరసాపురం తహశీల్దార్ ఐవివి సత్యనారాయణ అన్నారు. కార్డుల్లో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలను సైతం తెలుసుకోవచ్చునన్నారు. కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డు విభజన, కొత్త సభ్యుల చేరిక, అడ్రస్ మార్పులకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేస్తామని, దీని ద్వారా రేషన్ వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు.

టిడిపి నెగ్గిపూడి అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

పెనుమంట్ర : మండలంలోని నెగ్గిపూడి గ్రామ టిడిపి అధ్యక్షుడిగా చిర్ల బాలాజీ రెడ్డి, సెక్రెటరీగా కట్టా వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు చిర్ల బాలాజీ రెడ్డి వరుసగా రెండోసారి ఎన్నిక కావడం విశేషం. కొత్త అధ్యక్ష, కార్యదర్శులకు మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్‌ఎ పితాని సత్యనారాయణ, మండలంలోని కూటమి నాయకులు అభినందనలు తెలిపారు.

మహిళల అక్రమ రవాణా నిరోధించాలి

ఐసిడిఎస్ సిడిపిఒ టి.లక్ష్మీకాంతం

ప్రజాశక్తి - పాలకోడేరు

మనుషుల అక్రమ రవాణాను నిరోధించడం అందరి బాధ్యత అని ఐసిడిఎస్ సిడిపిఒ టి.లక్ష్మీకాంతం, ప్రజ్వల కోఆర్డినేటర్ టి.శ్రావ్య శృతి అన్నారు. బుధవారం విశాఖ కోడేరులోని భీమవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచి బళ్ల శ్రీనివాస్ హాజరవగా అవగాహనా కార్యక్రమంలో లక్ష్మీ కాంతం మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద నేరంగా ఉందని, ప్రతిరోజు ఎంతో మంది అమ్మాయిలు, మహిళలు దీనికి గురవుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ దీనిపైన అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారని తెలిపారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికి అవగాహన కల్పించి, రక్షించాలని అన్నారు. ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మశ్రీ డాక్టర్ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యాశాఖ, న్యాయశాఖల సమన్వయంతో ఇప్పటి వరకు 29,200 మంది అమ్మాయిలను, మహిళలను కాపాడి వారికి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. సర్పంచి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడంలో అందరు భాగస్వామ్యం కావాలని, ప్రతి గ్రామాల్లో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా అందరూ అప్రమత్తంగా ఉంటారని అన్నారు. అక్రమ రవాణాకు గురైన పిల్లలను శ్రమ దోపిడీ, అవయవాల దోపిడీ, లైంగిక దోపిడీకి అమ్ముతున్నారని తెలిపారు. నేటికాలంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కి గురవుతున్నారని, అనుమానస్పద వ్యక్తుల నుంచి మెసేజ్ గాని, కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజ్వల కోఆర్డినేటర్ శ్రావ్య శృతి మాట్లాడుతూ గ్రామ పరిధిలో అవగాహన కల్పించి జాగ్రత్త గా ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ప్రజ్వల అసిస్టెంట్ కోఆర్డినేటర్స్, అనిల్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిపి ఎన్నిక నిర్వహించలేని అధికారులు రాజీనామా చేయాలి

జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి - యలమంచిలి

యలమంచిలి ఎంపిపి ఎన్నికకు మే 12వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చి మే 19న నిర్వహిస్తామని పూర్తి వివరాలతో గురువారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి గన్నమనేని రామకృష్ణ ప్రసాద్‌కి ఎన్నికల సంఘం తరపు న్యాయవాది వివేక్ చంద్రశేఖర్ తెలుపుతూ అందుకు రాష్ట్ర గవర్నెన్స్ కూడా సహకరించాలని తెలిపారు. అందుకు జిల్లా పరిషత్ తరపున హాజరైన న్యాయవాది వాదనలు వినిపిస్తూ కొంత లా అండ్ ఆర్డర్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని అధికారుల నుంచి వచ్చిన ఇన్స్ట్రక్షన్స్‌లో ఉన్నట్లు తెలుపుతుండగా పిటిషనర్ ఇనుకొండ ధనలక్ష్మి తరపు న్యాయవాది పిఆర్‌కె.అమరేంద్రకుమార్, మరొక పిటిషనర్ నల్లి సంధ్యారాణి తరపున హాజరైన న్యాయవాది ద్వారంపూడి సావిత్రి కలుగజేసుకుని ఎన్నికల సంఘం తేదీ నిర్ణయించి ప్రకటించారు. అధికారులు లా అండ్ ఆర్డర్ సమస్య అని చెప్పి కాలయాపన చేసేటట్లు చూస్తున్నారని కోర్టుకి తెలుపగా అందుకు ఏకీభవించిన జస్టిస్ ఒకానొక సమయంలో ఎన్నిక నిర్వహించలేనని చెప్తున్న అధికారులు తక్షణం రాజీనామా చేసి విధుల నుంచి వెళ్లిపోవచ్చు అని అన్నారు. అంతే కాకుండా దేశ వ్యాప్తంగా ఎన్నికల సంఘం జనరల్ ఎన్నికలు నిర్వహిస్తుంటే రానటువంటి లా అండ్ ఆర్డర్ సమస్య ఒక మండల ఎంపిపి ఎన్నిక వల్ల ఉత్పన్నమవుతుందని ఎన్నిక నిర్వహించలేననే అధికారులు తక్షణం రాజీనామా చేసి వెళ్లిపోమని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోరం ఉండి 17 మంది ఎంపిటిసి సభ్యులు హాజరైనప్పటికీ ఎన్నిక నిర్వహించలేదని తెలపడంతో పిటిషనర్ల వాదనతో ఏకీభవించిన జస్టిస్ ఎన్నికల సంఘం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఎన్నిక నిర్వహించుటకు ఆదేశించారు. అంతేకాకుండా ఎన్నిక ప్రక్రియపై కోర్టు పర్యవేక్షణ ఉంటుందని ఆదేశిస్తూ యలమంచిలి ఎంపిపి ఎన్నిక పిటిషన్‌లను డిస్పోజ్ చేశారు. గత మార్చి 27, 28న జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా యలమంచిలి మండలం ఎంపిపి ఎన్నికను కోరం ఉండటమే కాకుండా మొత్తం 17 మంది ఎంపిటిసి సభ్యులు హాజరైనప్పటికీ సరైన కారణం లేకుండా అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో ఎన్నికల అధికారి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. దీంతో వైసిపి ఎంపిటిసి సభ్యులు 12 మంది తరపున ఏనుగువానిలంక ఎంపిటిసి సభ్యురాలు ఇనుకొండ ధనలక్ష్మీ, చించినాడ ఎంపిటిసి సభ్యురాలు నల్లి సంధ్యారాణి రాష్ట్ర గౌరవ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

విలేకరులకు వివరాలు వెల్లడిస్తున్న సిఐ

అంతర్ రాష్ట్ర దొంగలు అరెస్ట్

నరసాపురం పట్టణ సిఐ బి.యాదగిరి

ప్రజాశక్తి - నరసాపురం

సైబర్ క్రైం కేసులో అంతర్ రాష్ట్ర ముఠాలోని ఇద్దరు సభ్యులను అరెస్టు చేసినట్లు నరసాపురం పట్టణ సిఐ బి.యాదగిరి తెలిపారు. గురువారం రాత్రి పట్టణ పోలీస్ స్టేషన్లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత ఏడాది అక్టోబర్‌లో థామస్ బ్రిడ్జి సమీపంలో మెడికల్ షాప్ నిర్వహిస్తున్న తలాబత్తుల వెంకట సందీప్ స్టాక్ మార్కెట్ కోసం నెట్లో వెతికారు. గుగూల్ ఓపెన్ చేయగానే గుర్తు తెలియని నెంబర్ నుంచి ఆన్లైన్ ట్రేడింగ్ చేయాలంటే మా కంపెనీ నుంచి పూర్తి వివరాలు అందిస్తామని, దానికి మీరు మీ పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారన్నారు. సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మిన అతని వివరాలు వాట్సప్ ద్వారా పంపించారు. సుమారు రూ.54 లక్షలు డిపాజిట్ చేసినట్లు సిఐ చెప్పారు. పెట్టుబడి సొమ్ము, లాభాలు తిరిగి రావాలంటే రూ.80 లక్షలు చెల్లించాలని నేరగాళ్లు బాధితుడికి చెప్పారన్నారు. దీంతో బాధితుడు మోసపోయినట్లు గ్రహించి గత ఏడాది నవంబర్ 11న పోలీసులకు ఫిర్యాదు చేసాడు. దీనిపై దర్యాప్తు చేపట్టిన సిఐ ఈనెల 5న వెస్ట్ బెంగాల్ కలకత్తాకు చెందిన సైబర్ నేరగాళ్ల దీపక్ కుమార్ లహరుకా, ఝున్ ఝున్ రాజేష్ వాలాను అరెస్టు చేసి కలకత్తా కోర్టులో హాజరుపర్చి ట్రాన్సిట్ వారెంట్‌తో నరసాపురం తీసుకొచ్చామన్నారు. కేసును చేధించేందుకు కానిస్టేబుల్ ఎస్.చక్రవర్తి, ఇ.అబ్బాస్‌లను టీమ్ లగా ఏర్పాటు చేసామన్నారు. ఈకేసులో మిగిలిన ముద్దాయిలను త్వరలో పట్టుకుంటామని సిఐ చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐ సిహెచ్.జయలక్ష్మి, కానిస్టేబుల్ డి.వెంకట్, నరేంద్రలు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ పాలకొల్లు అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S. No.65/2024

Between:-
Plaintiff :- Ethakota Nirmala
And
Defendant :- Pamba Pandu Babu
To.
Defendant :-
Pamba Pandu Banu, S/o.Koteswara Rao, R/o. D.No. 28-7-9, Pedapeta, 16th Ward, Palakol, Palakol Mandal, W.G.Dt.,

పై నెంబరు దావాలో ప్రతివాది హాజరు నిమిత్తం ది. 15-05-2025వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు వాయిదా రోజున పై కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10:30 ని॥లకు స్వయంగా కానీ, న్యాయవాది గారి ద్వారా కానీ హాజరు అయి మీ వాదన దాఖలు చేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు దావా ముందు గ్రంధము జరుపబడును.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

శ్రీ నిడుమోలు ఆనంద చక్రవర్తి
శ్రీ రావి దేవరాజు
న్యాయవాదులు
పాలకొల్లు - ప॥గో॥జిల్లా

పాలకొల్లు
తేది:08-05-2025